# దీవించండి.. మరింత అభివృద్ధి చేస్తా



ఆర్నకొండలో ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- చొప్పదండి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం

చొప్పదండి, అక్టోబర్ 18: వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి దీవించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని ఆర్నకొండ, రాగంపేట, పెద్దకుర్మపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, ఓటు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవన నిర్మాణాలు, ఆలయాలు, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. కొండగట్టు దేవస్థానం అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.600 కోట్లు మంజూరు చేయగా, పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో చొప్పదండి అభివృద్ధికి రూ. 120 కోట్లు మంజూరు చేయించి, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించామని, 100 పడకల దవాఖాన మంజూరు చేయించినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు అడగడానికి వస్తున్నారని, తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదో ప్రశ్నించాలని ప్రజలను కోరారు. కాంగ్రెసోల్లు పాలించిన 60 ఏళ్లలో చేయని అభివృద్ధిని కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలో చేసి చూపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. సీఎం కేసీఆర్ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించినట్లు తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్, సింగిల్‌విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, సర్పంచులు విద్యాసాగర్‌రెడ్డి, మామిడి లత-రాజేశం, పెద్ది శంకర్, వెల్మ నాగిరెడ్డి, గుంట రవి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్‌కుమార్ గౌడ్, కోఆప్షన్ పాషా, నాయకులు ఏనుగు స్వామిరెడ్డి, రాపెల్లి ఐలయ్య, మహేశ్, జితేందర్‌రెడ్డి, మణిశంకర్‌రెడ్డి, నరేశ్ రావన్, యువరాజు, చిన్నారెడ్డి, సీపెల్లి గంగయ్య, కుందేళ్ల బాలకిషన్, పబ్బ శ్రీను, దీటి మధు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సతీమణి రజియా పాల్గొని స్వయంగా బతుకమ్మను పేర్చారు. మహిళలతో కలిసి ఆడిపాడారు. వేడుకల్లో సుడా చైర్మన్ జీవీఆర్, ఎంపీపీ కేతిరెడ్డి వనిత, జడ్పీటీసీ ఇనుకొండ శైలజ, మహిళా సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

-తిమ్మాపూర్, అక్టోబర్ 18



బతుకమ్మ ఆడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సతీమణి రజియా, మహిళా ప్రజాప్రతినిధులు, తదితరులు

## బీఆర్ఎస్ హయాంలోనే ముదిరాజ్‌లకు గుర్తింపు



మంత్రి కేటీఆర్ కు ముదిరాజ్ కులస్తులు బీఆర్ఎస్ కోసం చేసిన కార్యక్రమాలతో రూపొందించిన పుస్తకాన్ని అందించిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం

- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం

తెలంగాణచౌక్, అక్టోబర్ 18: బీఆర్ఎస్ పాలనలోనే ముదిరాజ్ కులస్తులకు రాజకీయంగా గుర్తింపు లభిస్తున్నదని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ స్థానిక మంకమ్మతోటలో బీఆర్ఎస్ నాయకుడు దుబ్బాక రమేశ్ ఇంటికి వెళ్లారు. అక్కడ మంత్రి కేటీఆర్‌ను గుర్రాల మల్లేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు బీఆర్ఎస్ కోసం చేపట్టిన కార్యక్రమాలతో రూపొందించిన ముదిరాజ్ ధూంధాం పుస్తకాన్ని మంత్రి కేటీఆర్‌కు అందజేశారు. అనంతరం గుర్రాల మల్లేశం మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్సీ, కార్పొరేషన్ పదవులతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మంత్రి కేటీఆర్ తెలిపినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ముదిరాజ్ బిడ్డ కృషి చేయాలని గుర్రాల మల్లేశం పిలుపునిచ్చారు.

## కొనసాగిన ఫిడే రేటింగ్ చదరంగ పోటీలు

కొత్తపల్లి, అక్టోబర్ 18 : జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్‌లో విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలిండియా ఫిడే రేటింగ్ చదరంగ పోటీలు రెండో రోజు బుధవారం కొనసాగాయి. ఈ పోటీల్లో 80 మంది రేటెడ్ క్రీడాకారులతో పాటు 250 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. పోటీలను చెస్ అకాడమీ డైరెక్టర్ విశ్వనాథ్‌ప్రసాద్, కన్వీనర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ పోటీలను స్విస్‌లీగ్ పద్ధతిలో 9 రౌండ్లపాటు నిర్వహించనున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా క్రీడాకారులందరూ ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుతున్నారు.

***రెండో రోజు ఫలితాలు...***

రెండో రోజు బుధవారం ఆట ముగిసే సరికి టాప్ సీడ్ రామకృష్ణ పైన టాప్ సీడెడ్ క్రీడాకారుడు భారత్‌కుమార్‌రెడ్డి విజయం సాధించాడు. అలాగే టాప్-2 సీడ్ మల్లేశ్వర్‌పై గుడికోట సాయికుమార్ తలపడి మ్యాచ్‌ను డ్రా ముగించాడు. మూడో బోర్డులో ఆడిన మహ్మద్ అబిత్, సత్యనారాయణ మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. అనంతరం జరిగిన మ్యాచ్‌లో సీతాసాగర్‌పై వై మురళీమోహన్, జయప్రకాశ్‌పై విశ్వనాథ్ విజయం సాధించి ముందంజలో ఉన్నారు.



హుజూరాబాద్‌టౌన్ : హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు

# ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ కష్టాల్లో తోడుంటా

- సాదుకుంటారో.. సంపుకుంటారో మీ ఇష్టం
- బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయండి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- కార్యకర్తలకు దిశానిర్దేశం

హుజూరాబాద్, అక్టోబర్ 18: తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, తనను ఆశీర్వదిస్తే హుజూరాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఏడేళ్ల పాలనలో ఇక్కడి ఎమ్మెల్యే చేసిందేమీ లేదని విమర్శించారు. తనకు సూటిగా మాట్లాడడం ఒకటే వస్తుందని, మాట చెప్తే కచ్చితంగా నెరవేరుస్తానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించి సాదుకుంటారో.. లేదంటే సంపుకుంటారో మీ ఇష్టం అని ఉద్వేగంతో అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బుధవారం వీణవంక, హుజూరాబాద్ మండలం, పట్టణంలో పర్యటించారు. వీణవంకలో పోతిరెడ్డిపల్లికి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు, గౌడసంఘం నాయకుడు దూలం శ్రీనివాస్ సహా పది మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హుజూరాబాద్‌లోని సిర్సపల్లి క్రాస్‌రోడ్‌లో బీరన్న దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గొల్లకుర్మలతో చిట్‌చాట్ చేశారు. తాను గెలిస్తే భీరన్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత పట్టణంలోని సిటీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఆపదలో పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం అక్కడే జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించారు. ఆ తర్వాత కందుగుల, చిన్నపాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో పర్యటించి కార్యర్తలతో సమావేశమయ్యారు. కేసీఆర్ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని చెప్పారు. సాయంత్రం హుజూరాబాద్ 13, 16, 17, 18వ వార్డుల్లో పర్యటించి ముఖ్య కార్యర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజలతో మమేకమై పనిచేస్తున్నదని, అందరితోపాటు తాను కూడా బీఆర్ఎస్ కార్యకర్తనేనన్నారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశం మేరకు ముందుకెళ్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని చెప్పారు. బీఆర్ఎస్‌తో హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత హుజూరాబాద్‌లో పార్టీ కార్యాలయం నిర్మిస్తామని చెప్పారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్, వైస్ చైర్‌పర్సన్లు గందె రాధిక, కొలిపాక నిర్మల, జడ్పీటీసీలు పడిదం బక్కారెడ్డి, శ్రీరాంశ్యాం, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సంగెం ఐలయ్య, సోషల్ మీడియా వారియర్ పావని గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తదితరులున్నారు.

## నిబంధనల మేరకు వార్తలు ప్రచురించాలి

- సీపీ ఎల్ సుబ్బారాయుడు
- ఓ దినపత్రికపై కేసు

రాంనగర్, అక్టోబర్ 18: ఎన్నికల నిబంధనలకు లోబడి మాత్రమే వార్తలు ప్రచురించాలని కరీంనగర్ సీపీ ఎల్ సుబ్బారాయుడు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఎన్నికల నియమావళి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున అన్ని ప్రభుత్వ వ్యవస్థలతో పాటు మీడియా సంస్థలకు కూడా ఎన్నికల నియమావళి వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల్లో ప్రచురించే వార్తలు ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో పనిచేసే మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ పరిశీలన చేస్తుందని తెలిపారు. ఎన్నికల నియమావళి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలను ఉల్లంఘించి ఓ దినపత్రిక ఓ కథనం ప్రచురించినందున, ఆ పత్రికపై కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మీడియా ప్రతినిధులు ఎన్నికల నియమావళి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటికి లోబడి పని చేయాలని కోరారు. ప్రజల్లో ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగడానికి సహకరించాలని పేర్కొన్నారు.

**చిట్టి ఆక్షన్స్ తేది మార్చబడినది.**

ప్రియమైన ఖాతాదారులకు తెలియజేయునది ఏమనగా ఈ నెల 4వ ఆదివారం రోజున జరుగవలసిన చిట్టి ఆక్షన్స్‌ని ఆ రోజు సద్దుల బతుకమ్మ ఉండటం వలన చిట్టి ఆక్షన్స్‌ని తిరిగి ఈ నెల 29/10/2023 ఆదివారం రోజున యదావిధిగా నిర్వహించడం జరుగుతుంది, సహకరించగలరు.

**కమల్ శ్రీ చిట్స్**

కమాన్ చౌరస్తా, కరీంనగర్ సెల్:8783578584